మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



వర్షాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్,ఆగస్టు 12, ప్రభాతవార్త:** వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా ఎస్పీ తో కలిసి తహసిల్దార్‌లు, ఎంపీడీవోలతో వర్షాల వల్ల నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ప్రమాదకర పరిస్థితులు లేనప్పటికిని రాబోయే రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకరంగా వాగులు వంకలు పొల్లుతుండే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా రోడ్డు మార్గాలను డైవర్ట్ చేయాలన్నారు. ఇందుకు గాను పోలీసు, గ్రామ కార్యదర్శుల సహకారం తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా శిథిలావస్థలో ఉన్న గృహాలు, పాఠశాలలను గుర్తించి అందులో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో వర్షాల వల్ల తెగిపోయిన రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఈనెల 16, 17 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, మండల స్థాయి టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు సెలవులో వెళ్లకుండ హెడ్ క్వార్టర్స్ లోనే ఉంటూ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ రహీముద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, జిల్లా విద్యాధికారి సిద్ధప్ప, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, వివిధ శాఖల అధికారులు అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



# జూరాల 10గేట్లు ఎత్తివేత

- 203టీఎంసీలకు చేరిన శ్రీశైలం డ్యాం
- నాలుగు గేట్లు ఎత్తి నీటివిడుదల
- 882అడుగులకు చేరిన నీటిమట్టం
- కుడిఎడమ విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరులోని జూరాలకు ఎగువనకర్ణాటకలో కురుస్తున్న భారీవర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు జూరాలకు వరద పోటెత్తుతున్నది. దీంతో 10 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి 1,05,000క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది.జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 4.496టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్‌హౌస్‌కు 36,541క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 68,580క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.అదేవిధంగా ఆర్డీఎస్‌కు 50 క్యూసెక్కులు, కోయిల్ సాగర్‌లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు,కుడికాలువకు 236క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.జూరాల నుంచి 1,05,717క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.శ్రీశైలం జలాశయానికి వరద క్రమంగా పెరుగుతున్నది. సుంకేసుల, జూరాల డ్యాంల నుంచి భారీగా వరద వచ్చి చేరుతున్నది. దీంతో 4గేట్లుఅడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు.మంగళవారం ఉదయం 12గంటల సమాచారం మేరకు శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్‌ద్వారా 28,870 క్యూసెక్కులు,స్పిల్ వే ద్వారా 1,17,385క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 33,936 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాం నుంచి 1,86,041 క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 882.80అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 203.4290 టీఎంసీలకు చేరింది. డ్యాంకు 210286 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది. విద్యుత్ ఉత్పత్తి కోసం 65,689 క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# యూరియా కొరత



- ఒక్కో రైతుకు ఒక్క ఎకరాకు 1 బస్తా కోసం టోకెన్‌లు
- గంటల కొద్దీ క్యూ లైన్లు..
- ఓపిక లేక సిబ్బందిపై ఆగ్రహం
- నర్వ పిఏసిఎస్ ఎదుట రైతుల ఆందోళన



ఆందోళన చేస్తున్న రైతులు

**నర్వ, ఆగస్టు 12 ప్రభాతవార్త:** యూరియా కోసం రైతులు పడుతున్న తిప్పలు వర్ణనాతీతం. సాగు చేసిన పంటలకు యూరియా అందుబాటులో ఉండకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. నారాయణ పేట జిల్లా నర్వ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంసంఘానికి 290 బస్తాల యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయాన్నే పెద్ద సంఖ్యలో యూరియా కోసం సహకార సంఘం వద్దకు వచ్చిన రైతులు ఆందోళన చేపట్టారు.సహకార సంఘం సిబ్బంది ఉదయం 9 గంటలకు వచ్చి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఒక్కో రైతుకు ఒక్క ఎకరాకు 1బస్తా కోసం టోకెన్ -మిగతా3లో..

### యూరియా దొరకడం లేదు..



ప్రైవేట్ దుకాణాల్లో యూరియా నిలువ లేదంటున్నారు. సహకార సంఘం కేంద్రాల్లో ఒక్కొక్క రైతుకు ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారు.నేను ఆరు ఎకరాల వరి సాగు చేశాను. 3బస్తాలు ఎలా సరిపోతాయి. ఉన్నతాధికారులు స్పందించి సాగుకు సరిపడా యూరియా అందించి కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

**అశోక్ రైతు, కొత్తపల్లి గ్రామం**

### ఒక్క బస్తా కూడా దొరకలేదు..



సహకార సంఘానికి యూరియా వచ్చిందని తెలిసి ఉదయం 6:30 కి సొసైటీ వద్దకు వెళ్లాను.అక్కడ రైతులు అందరూ లైన్ లో నిల్చుని ఉన్నారు.నేను కూడా అదే లైన్ లో నాలుగు గంటలు నిల్చొని ఉన్నాను.కానీ యూరియా తక్కువగా ఉండడంతో రైతులు ఆందోళన చేశారు.దీంతో అధికారులు పంపిణీ చేయకుండా నిలిపివేశారు. ఒక్క బస్తా యూరియా కూడా దొరకలేదు.

**గుజ్జుల నర్సిములు రైతు,యాంకి గ్రామం**

### అన్ని రకాలు ఎరువులు కొంటేనే..



అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు మాత్రం యూరియాను అందిస్తున్నారు. కేవలం యూరియా కోసమే దుకాణాలకు వెళితే లేదని వెనుకకు పంపుతున్నారు.రైతు సేవా కేంద్రాల్లో కన్నా అధికంగా వసూలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పుల్లరి ఆనందు రైతు,రాయికోడ్ గ్రామం**



ఎరువుల గోదాంలో స్టాక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

# ఎరువుల గోదాముల తనిఖీ

- స్టాక్ వివరాలు బహిరంగ ప్రదర్శన చేయాలి
- రైతులకు నిశ్చింత,ఎరువుల కొరత లేదు
- ఎరువుల సరఫరా సజావుగా కొనసాగాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**తెల్కపల్లి,ఆగస్టు 12 ప్రభాతవార్త:**మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల విక్రయకేంద్రాన్ని మంగళవారం నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, రైతుల అవసరాలకు మించిఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువుల మందుల నిలువలు పట్టికలో రాయాలని, రైతులకు సరైనధరలకు అమ్మాలని సూచించారు.అదేవిధంగా రైతులకు ఎరువులు నాణ్యతమైనవి అందించాలని, కాలం చెల్లిన (ఎక్స్‌పైర్) మందులను రైతులకు అమ్మ రాదని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. గోదాంలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈపాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోదాంకు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఎరువుల కొరతలేదని,రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అన్నిప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మండల తహసిల్దార్ జాకీర్‌అలీ,మండలవ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహకార కేంద్రం సిఈఓ తదితరులు ఉన్నారు.

# క్రీడాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల, క్రికెట్ క్రీడ మైదానం
- హాకీ క్రీడా టర్ఫ్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి స్థల పరిశీలన
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి జిల్లా రానున్న కాలంలో క్రీడలకు పుట్టినిల్లుగా మారబోతుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాల పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధి పరంగా నూతనంగా చేపట్టబోయే పలు నిర్మాణాలకు వారు స్థలాల పరిశీలన చేశారు. వనపర్తి మెడికల్ కళాశాల పక్కనగల ఎనిమిదిన్నర ఎకరాలలో క్రీడా మైదానం నిర్మాణం కోసం, వనపర్తి బాలుర జూనియర్ కళాశాల మైదానంలో స్విమ్మింగ్ పూల్, వనపర్తి జిల్లా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల డిగ్రీ కళాశాల పక్కనగల మైదానంలో హాకీ టర్ఫ్ మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలనం చేశారు. అనంతరం శ్రీనివాసపురం శివారులో 35 ఎకరాల్లో క్రీడా పాఠశాల ఏర్పాటుకు వారు స్థల పరిశీలన చేశారు. వీటి నిర్మాణాలకు త్వరలోనే పరిపాలన అనుమతులు జారీ అవుతాయని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను వెంటనే సమర్పించాలని వారు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో పేరుగంచిన వనపర్తి జిల్లా కేంద్రాన్ని రానున్న కాలంలో క్రీడారంగంలోనూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసే విధంగా తర్ఫీదు నుంచి క్రీడాకారులను తయారు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, క్రీడా శాఖ అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎర్ర సత్యం లాంటి ధైర్యశాలి

# మళ్లీ జన్మించలేడు

- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి
- ఎమ్మెల్యే యెన్నంతో కలిసి మహబూబ్‌నగర్‌లో ఎర్రసత్యం విగ్రహానికి నివాళి

4



ఎర్రసత్యం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీహరి, చిత్రంలో ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

### 29వ రోజుకు చేరుకున్న

# భూ నిర్వాసితుల రిలే దీక్షలు

- నెల రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం
- మా గోడును పెడచెవిన పెడితే ఉద్యమాన్ని మరింత ఉధృత్వం చేస్తాం
- ఈనెల 14న కాట్రేపల్లి నుండి ఉట్కూరు వరకు పాదయాత్ర

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోత ఎత్తిపోతల పథకం భూనిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు మంగళవారంకి 29వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష సందర్భంగా దామరగిద్ద మండలం కానుకూర్తి గ్రామ నిర్వాసితులు కూర్చున్నారు. ఈ దీక్షలను భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు మచ్చేందర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ పూలదండలు వేసి ప్రారంభించారు. నెల రోజులైనా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మార్కెట్ ధర కనుగుణంగా తమకు పరిహారం అందివ్వాలని పెద్దఎత్తున రైతులు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకో కుండా ఉండడం విడ్డూరమన్నారు. భూ నిర్వాసితుల గోడును ప్రభుత్వం పెడచెవిల పెడితే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 14న ఉట్కూరు మండల తహసిల్దార్ కార్యాలయంకు కాట్రేపల్లి నుంచి పాదయాత్ర చేస్తారని అదేవిధంగా మక్తల్ తాసిల్దార్ కార్యాలయంకు -మిగతా4లో..



కొనసాగుతున్న భూ నిర్వాసితుల దీక్షలు



వెజ్ పఫ్‌లో పాము

# వెజ్ పఫ్‌లో పాము

- బేకరీ యజమానుల నిర్వాకం పోలీసులకు ఫిర్యాదు

**జడ్చర్ల టౌన్, ఆగస్టు12,ప్రభాతవార్త :** బేకరీలో వెజ్ పఫ్ తింటున్నారా? కాస్తా జాగ్రత్త. వెజ్ పఫ్‌లో నాన్ వెజ్ వస్తే పర్లేదు కానీ ఏకంగా పాములే వస్తుండటం విస్మయానికి గురి చేసే విషయం. ఇలాంటి సంఘటనే మంగళవారం జడ్చర్లలో వెలుగు చూడటం గమనార్హం. స్థానిక జౌకీనగర్ కాలనీలో నివాసం ఉండే శ్రీశైల అనే మహిళ మంగళవారం సాయంత్రంజడ్చర్ల పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీలక్ష్మి బెంగుళూరు అయ్యంగార్ బేకరీలో ఒక ఎగ్ పఫ్, మరో కర్రి పఫ్ కొనుగోలు చేసింది. ఇంటికి వెళ్లి పిల్లలతో కలిసి తినే ప్రయత్నంలో కర్రీ పఫ్‌ను చింపి చూడగా అందులో ప్రాణం లేని పాము కనిపించి భయాందోళనకు గురైంది. ఇదే విషయాన్ని బేకరీ యజమాని దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా సంబంధం లేని సమాధానం చెప్పాడు. దీంతో సదరు మహిళా కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బేకరీపై ఫిర్యాదు చేసింది. ఇదే విషయాన్ని సీఐ కమలాకర్ ను వివరణ కోరాగా పఫ్‌లో పాము వచ్చిన విషయం వాస్తవమేనని, ఫుడ్ ఇన్స్పెక్టర్కు సమాచారం ఇవ్వడం జరిగిందని, ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

### 72గంటలు

# భారీ వర్ష సూచన

- ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి..
- జాగ్రత్తలు పాటించండి
- వీసీల్లో కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



వీసీకి హాజరైన కలెక్టర్ విజయేంద్ర బోయి



వీసీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు12,ప్రభాతవార్త:** రానున్న 72 గంటలు మోతాదుకు మించి భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో క్షేత స్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్,పంచాయతీ రాజ్,వైద్య ఆరోగ్య,మున్సిపల్‌శాఖల అధికారులు అలర్ట్‌గా ఉండాలి ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం,పశునష్టం జరగొద్దు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రానున్న 72 గంటలు వాతావరణ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్ష సూచన చేసిన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వర రావు,పొన్నం ప్రభాకర్,కోమటి రెడ్డి వెంకటరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు,ఎస్.పి.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో ఎస్.పి. డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.నర్సింహ రెడ్డిల తో కలిసి కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న 72 గంటల పాటు భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలని,ఆస్తినష్టం, ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భారీ వర్షం క్లౌడ్ బరస్ట్ వర్షం పడే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు చెరువులు నిండి రహదారులు, ఇండ్లలోకి నీరు ప్రవహిస్తుందని తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.ముఖ్యంగా రెవెన్యూ,పోలీస్,మున్సిపల్,వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్,విద్యుత్ – మిగతా4లో..

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డెంగ్యూ,చికెన్ గున్యా ప్రబలకుండా చూడాలి
- ఎదిర పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



దవాఖానలో వ్యాధిగ్రస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు12,ప్రభాతవార్త:** డెంగ్యూ, చికెన్ గున్యా , సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి అక్కడ ఉన్న సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలలలో డెంగ్యూ కేసులు, చికెన్ గునియా కేసుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రిటికల్ సబ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయని అడగగా, క్రిటికల్ సబ్ సెంటర్లు ఏడు ఉన్నాయి అవి క్రిస్టియన్‌పల్లి,అప్పన్నపల్లి,ఏనుగొండ,సబ్ సెంటర్లో డెంగ్యూ,చికెన్ గునియా కేసులు ఎక్కువగా వచ్చాయని సంబంధిత అధికారులు తెలిపారు. మూడు వార్డులలో శానిటేషన్ సిబ్బందిని పంపించి ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు ఫాగింగ్ మిషన్స్, హ్యాండ్ స్ప్రేర్, బ్యాటరీ ఆపరేటర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.రోజువిడిచి రోజు ఆ వార్డులలో స్ప్రే చేయాలని -మిగతా4లో..

## ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి

**దేవరకద్ర, ఆగస్టు 12 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, ఉన్నదని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే కార్యాలయంలో కౌకుంట్ల మండలం, ఇశ్రంపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి వెంకటేశ్వరమ్మకి, కల్యాణలక్ష్మి చెక్కును కౌకుంట్ల మండల నాయకులతో కలిసి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి డబ్బులు వృధా చేయకుండా, అవసరానికి వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**అమరచింత, ఆగస్టు 12, ప్రభాతవార్త:** గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకో వాలని ఆత్మకూరు సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, హిమ బిందు కోరారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక మండపాల దగ్గర నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టం పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని , నాయక మండపాలు ఏర్పాటు కోసం నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని అలాగే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు కోరారు. అలాగే వినాయక మండపాలను రోడ్లపై వెయ్యకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వినాయకులు ఏర్పాటు చేసుకోవాలని, వినాయక మండపాల దగ్గర విద్యుత్తు అధికారులతో పర్మిషన్ తీసుకోవాలని గణేష్ లను ఏర్పాటు కోసం నిర్వాహకులు వ్యాపారులను దౌర్జన్యంగా చందాలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. వినాయక నిమజ్జనం రోజు ఎలాంటి గొడవలు జరగకుండా పట్టణంలో ఏర్పాటు చేసే వినాయకులను ఒకేరోజు నిమజ్జనం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న రైతు భీమా నమోదు ప్రక్రియ

**మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్**

**ఉప్పునుంతల, ఆగస్టు 12 ప్రభాతవార్త :** భూమికలిగిన ప్రతి రైతు భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారు రైతులు రైతు బీమా నమోదు చేయించుకోవడానికి నేడు బుధవారం వరకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. 05.06.2025 నాటికి భూభారతి పోర్టల్‌లో పట్టాదారుల వివరాలు, కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుంచి అందిన ఆర్ ఓఎఫ్ఆర్ పట్టు హోల్డర్ల వివరణ ఆధారంగా పాత, కొత్త అడవులైన రైతుల బీమా పునరుద్ధరణ నమోదు ప్రక్రియ జరుగుతుందని, 18నుంచి 59సంవత్సరాల వయస్సు పుట్టిన తేదీ 14.08. 1966 నుంచి 14.08.2007 వరకు ఉన్నవారు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులు బీమా నమోదు చేసుకోవడానికి ఒరిజినల్, జిరాక్స్ కాపులతో రావాలని ఆయన సూచిం చారు. రైతు ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ పుస్తకం, నామిని ఆధార్ కార్డు, రైతు బీమా చేయిం చుకోవడానికి కావలసిన ఫారం తీసుకొని సంబంధిత మండల విస్తీర్ణ అధికారికి అందజేయాలని ఎఓ సూచించారు.

## విజ్ఞానాన్ని అందించే బండాగారం గ్రంథాలయాలు

**ప్రిన్సిపల్ డా.మెర్సీ వసంత**

**నారాయణ పేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలోని స్థానిక చిట్టెం నర్సి రెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం పై ఒరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయం అనేది ఒక విషయ విజ్ఞానాన్ని అందించే బండాగారమని ప్రిన్సిపల్ డా. మెర్సీ వసంత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ, వివిధ స్థాయిలలో వివిధ రూపాలలో చదువరులపై జ్ఞాన బిక్షను ప్రసాదిస్తూనే ఉంటాయి అని పేర్కొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థులు నేర్చుకోవడానికి అద్భుతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిశ్శబ్దంతో, తగిన వసతులతో కూడిన ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలు, మ్యాగ్జిన్లు, వ్యాస సూచీలు, గ్రంథ పట్టికలు, బిబిలోగ్రఫీ ఇండెక్స్‌లు, వీడియోలు, మైక్రో ఫిలింలు, తాళపత్ర గ్రంథాలు, ప్రాచీన చరిత్ర మ్యాపులు ,అరుదైన పురాతన గ్రంథాలు మొదలగు వెల కట్టలేని వనరులు కలిగి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యాపకులు ఉదయ కుమార్ అధ్యాపకులు ఏ.భాస్కర్ రెడ్డి, జి.శ్రీనివాస్, డా. శంకర్, డా. సేఫిక్ అహ్మద్, అశోక్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి : ఏఎస్పై

**నారాయణ పేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా వద్ద పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు, రహదారి భద్రత, నేరాల నివారణ, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని ఏఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించడమే కాక, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. వాహనాలపై తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలి. నెంబర్ ప్లేట్‌పై స్పష్టమైన రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని, ఫ్యాన్సీ అక్షరాలు, చిన్న సైజు అక్షరాలు, స్టిక్కర్లు, డిజైన్లు వాడకూడదు నంబర్ స్పష్టంగా కనిపించేలా ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా లేదా తప్పుగా ఉన్న వాహనాలను గుర్తించిన పక్షంలో, మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని ఏఎస్సై ఆంజనేయులు తెలిపారు. పైగా, నెంబర్ ప్లేట్ లేకపోవడం వలన దొంగతనాలకు అవకాశాలు ఏర్పడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో నారాయణపేట పోలీస్ సిబ్బంది నరసింహ, సుధాకర్ స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి భార్గవికి ఘన సన్మానం

**వనపర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ప్రొ॥ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ పూర్తి చేసి అందులో ఆరు బంగారు పతకాలు సాధించిన వనపర్తికి చెందిన గుండోజు భార్గవిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఇటీవల జరిగిన ఆ యూనివర్సిటీ 55వస్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డిల్లీ ఐకార్ డైరెక్టర్ అఫ్ జనరల్ డా.మంగీలాల్ జాట్ ఆమెను ఓవర్ అల్‌కేటగిరీలో4, ఫామ్ మిషనరీ, ఫుడ్ ప్రాసెసింగ్‌లో 2 బంగారు పతకాలను అందజేసి సన్మానించారు. చదువులో చక్కగా రాణించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన భార్గవిని ఎస్పీ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమె తండ్రి యాదగిరి ఆచారి స్వర్ణకార వృత్తిచేస్తూ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం, చదువు పట్ల ఆయనకు గల నిబద్ధతకు నిదర్శనమని ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ డిఎస్పీ మహేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, యం. తిరుపతయ్య, బి. యాదగిరి, బైరోజు చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, సుగుణ బ్రహ్మయ్య, ఈశ్వరాచారి, శ్రీనివాసులు, డా.శ్యాం సుందర్, మాధవాచారి, రమేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



బంగారు పతకాలు సాధించిన భార్గవిని సన్మానిస్తున్న ఎస్పీ

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు బచ్చు రాము**

**వనపర్తి రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం రేషన్ డీలర్ల అధ్యక్షులు బచ్చు రాము జిల్లా అదనపు కలెక్టర్ రెవేన్యూ కీమ్యా నాయక్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ జిల్లాలోని రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా కమిషన్ రావడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రేషన్ డీలర్లకు గౌరవ వేతనం 5000 రూపాయలు, క్వింటాలుకు 300 రూపాయల కమిషన్ ఇచ్చుటకు హామీ ఇచ్చినందున అట్టి హామీని అమలుపరచాలని కోరారు. రేషన్ డీలర్లు ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించలేని స్థితిలో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రేషన్ డీలర్ల కమిషన్ మాత్రం గత చాలా సంవత్సరాల నుండి ప్రస్తుత ధరల కనుగుణంగా పెంచడం లేదని, రేషన్ షాపులకు వచ్చే సరుకును, దింపుడు హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, రేషన్ షాపులకు తక్కువ తూకం బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్న వాటిని వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు.



అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందిస్తున్న రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బచ్చురాము

# రైతులకు సరిపడా యూరియా అందజేస్తాం : జిల్లా కలెక్టర్

**ఆత్మకూర్ ఆగస్టు 12, ప్రభాతవార్త;** వనపర్తి జిల్లాలో రైతులకు అవసరమైన మేర యూరియాను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తెలిపారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తోపాటుగా పట్టణంలోని వినాయక సీడ్స్ మరికొన్ని ఎరువుల దుకాణ డీలర్లను ఆకస్మికంగా తనకే నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన మేర యూరియా నిల్వలో జిల్లాలోనే ఉన్నాయని రైతులు అనవసరంగా తొందరపడి పెద్ద మొత్తంలో యూరియాను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని పంటలకు సమయానకూలంగా యూరియాను సరఫరా చేసేందుకు ప్రభుత్వం అధికారులకు అన్ని ఆదేశాలు జారీ చేసినట్లుగా ఆయన తెలిపారు. ప్రైవేటు ఎరువుల దుకాణాల డీలర్లు అధిక ధరలకు యూరియాని విక్రయిస్తున్నారని సమాచారం అంతతోందని అలా చేసిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. యూరియా బస్తానో ఎంతకు విక్రయిస్తున్నారంట రైతులను నేరుగా అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు 266 రూపాయలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేస్తున్నామని రైతులు వదిలి ఇవ్వడంతో కలెక్టర్ నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఆత్మకూరు మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ మరియు రామన్పాడు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఆయకట్టు పరిధి రైతా ఒగనికి పెద్ద ఎత్తున యూరియా అవసరమవుతుందని విషయాన్ని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకున్నామని రైతులు అపోహలకు గురికాకుండా సమయానుకూలంగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంబడి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్పాషా, స్థానిక వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



ఆత్మకూరులోని పిఎసిఎస్ కార్యాలయంలో యూరియా నిలువలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి..**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 24 గంటలుగా పనిచేస్తున్నప్పటికీ కేవలం నెలకు రెండు లేదా మూడు ప్రసవాలు జరపడం ఎంతవరకు సమంజసమని కలెక్టర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో నిరంతరం నలుగురు వైద్యులు , ఏడుగురు స్టాఫ్ నర్స్ విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఒక్క నెలలో కేవలం మూడు ప్రసవాలు జరపడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వైద్య విధానానికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది తమ వంతు కృషి చేస్తూ ఏఎన్ఎంల సహకారంతో నెలలో కనీసం 30 ప్రసవాలు జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, ఆత్మకూరు ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

## నేడు రేషన్ కార్డులు పంపిణీ

**మహబూబ్‌నగర్, ఆగస్టు12, ప్రభాతవార్త:** ఈ నెల 13న ఉదయం 10 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారని మహబూబ్‌నగర్ అర్బన్ తహశీల్దార్ ఘన్షీ రాం ఒక ప్రకటనలో తెలిపారు.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు 2వ విడత శిక్షణ

**గద్వాల టౌన్ , ఆగస్టు 12, ప్రభాతవార్త:** జిల్లాలోని లైసెన్సుడ్ సర్వేయర్లకు రెండో విడత శిక్షణను ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు భూ కొలతలు, సర్వ శాఖ సహాయ సంచాల కులు రామ్ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 285 లైసెన్స్ సర్వేయర్లు ఉండగా ఇప్పటికే 285 మందికి శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 130 మందికి రెండో విడతగా 50 రోజులు ప్రభుత్వ పని దినాలలో సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మున్సిపాలిటీ సిబ్బందికి వైద్య పరీక్షలు

**నారాయణపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** నారాయణపేట పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు, కార్యాలయ ఉద్యో గులందరికీ మంగళవారం హైదరాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు ఉచిత కంటి పరీ క్ష, షుగర్ బీపీ ఈసీజీ, గుండె పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్‌తో పాటు కార్యా లయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మురికి కాలువలను పరిశీలించిన కమిషనర్ శ్రీకాంత్

**మద్దూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి ఇంటిదగ్గర మురికి నీళ్ల నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ కాలనీ వాసులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కమిషనర్ శ్రీకాంత్ మంగళవారం రోజు ఆ ప్రాంతాన్ని సందర్శించి దానిని వెంటనే తొలగించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోచ్‌గా తిరుపతియాదవ్ ఎంపిక

**చిన్నచింతకుంట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు జరిగే 78వ సీనియర్ నేషనల్ వాటర్ పోలో బాలురు, బాలికలకు జరిగే టోర్నమెంట్‌కు తెలంగాణ తరపున మహబూబ్ నగర్ జిల్లా, సీసీ కుంట మండలం, కురుమూర్తి గ్రామానికి చెందిన తిరుపతి యాదవ్‌ను కోచ్‌గా ఎంపిక చేశారు. ఈయన గత 15 సంవ త్సరాలుగా క్రీడల్లో అనుభవజ్ఞులుగా ఉంటూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీలో పనిచేస్తున్నాడు. ఈయన ఎంతోమంది క్రీడాకా రులను తయారుచేసి రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించే లా ఎంతో కృషి చేశారు. మన జిల్లా నుంచి కోచ్‌గా ఎంపిక కావడం కురుమూర్తి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన గచ్చిబౌలి ఇంటర్నేషనల్ స్టేడియంలో స్విమ్మింగ్ కోచ్‌గా పని చేస్తున్నాడు. అహ్మదాబాద్‌లో జరిగే 78వ సీనియర్ నేషనల్ వాటర్ పోల్ బాయ్స్ అండ్ గర్ల్స్ జట్టుకు కోచ్‌గా వెళ్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**డెంగ్యూ, మలేరియా నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**24 గంటలపాటు వైద్య సేవలు అందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంపొందించాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**తెల్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను, రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, వార్డులు, ల్యాబ్ తదితర విభాగాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసి, అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారని, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను పరిశీలించారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్‌లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రౌండ్ ది క్లాక్ ఆసుపత్రులలో అన్ని సమయాలలో వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకీర్ అలీ, మండల వైద్యాధికారి డా. అనిత తదితరులు ఉన్నారు.



ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

# విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించాలని ఆదేశాలు

**గద్వాల టౌన్ , ఆగస్టు 12, ప్రభాతవార్త:** విద్యార్థులు పాఠాన్ని కేవలం చదవడం కాకుండా, దాని భావం పూర్తిగా అర్థం చేసుకునేలా బోధించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఉపాధ్యాయులకు ఆదేశించారు. సోమవారం గద్వాల్ మండలంలోని పూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థుల అభ్యసన, హాజరు, ఏకరూప దుస్తులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, ఇంగ్లీష్ పాఠ్యంలోని ఒక పేరాగ్రాఫ్ చదివించారు. చాలా మంది విద్యార్థులు చదివినది అర్థం చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పాఠాలు అందరికీ అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కేవలం పఠించడం మాత్రమే కాకుండా, దాని భావాన్ని, పూర్తిగా అర్థం చేసుకోనే విధంగా బోధించాలన్నారు. పాఠశాలలో హాజరు శాతం తక్కువగా ఉండటం గుర్తించిన కలెక్టర్, విద్యార్థులందరూ ప్రతిరోజూ తప్పనిసరిగా తరగతులకు హాజరవ్వాలని అన్నారు. ఎవరూ గైర్హాజరు కాకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని, హాజరును ఖచ్చితంగా నమోదు చేయడానికి ప్రతిరోజూ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ వాడాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు యూనిఫాం ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనిఫాం పాఠశాల క్రమశిక్షణకు, విద్యార్థుల సమానత్వానికి ప్రతీక అని గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థి ప్రతిరోజూ తప్పనిసరిగా యూనిఫాం ధరించేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, ఇప్పటి నుంచే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదవాలని సూచించారు. అనంతరం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్

# డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనకై పోరాటం చేద్దాం

**మద్దూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో మంగళవారం కోస్గి సీఐ మద్దూర్ ఎస్సై వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ప్ల కార్డ్స్ రిలీజ్ చేశారు. పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఆంజనేయులు మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి మత్తు ఉచ్చులో పడి వాళ్ళ బంగారు భవిష్యత్తులు నాశనం అవుతున్నాయి. పట్టణాల్లో ఉన్న మద్యం షాపులు మండల స్థాయికి విస్తరించడం మూలంగా చిన్న వయసులోనే తాగుడికి బానిసవడం జరుగుతున్నది. పట్టణాల్లో కూడా అందుబాటులో లేని డ్రగ్స్, గంజాయి నేడు పల్లెటూర్లని పట్టిపీడిస్తున్నాయి. పట్టణ ప్రాంతం గ్రామీణ ప్రాంతాలని తేడా లేకుండా డ్రగ్స్, గంజాయి మద్యం ఇతర మత్తు పానీయాలకు బానిసై విద్యార్థి, యువకులు వాళ్ళ నూరేళ్ల జీవితాన్ని అంధకారంలోకి నెట్టుతున్నాయి. పాఠశాలల ముందు కళాశాలల పక్కన చిన్న చిన్న గల్లీలో కూడా డ్రగ్స్ , గంజాయి అందుబాటులో ఉండంటే అబ్కారీ శాఖ గాని లేదా ఉన్నత అధికారులు గానీ పాలన వ్యవస్థ గాని వాటిని నిర్మూలించే ప్రయత్నం ఏమాత్రం చేయడం లేదనేది వాస్తవంగా కనబడుతున్నది. పైగా గ్రామాల్లో ఉన్న బెల్టు షాపులని తీసి వాటి ప్లేస్ లో వైన్ షాపులను తీసుకొస్తామని అబ్కారీ శాఖ మాట్లాడడం చాలా సిగ్గుచేటు. యువత ప్రాణాలతో ప్రభుత్వాలు, అబ్కారీ శాఖ చెలగాటం ఆడుతున్నాయి. మత్తు పానీయాలు సేవించి మహిళల పైన దాడులు చేయడం , రోడ్లపై విచక్షణ కోల్పోయి ప్రవర్తించడం సైకో మాదిరి వికృత చేష్టలకు యువత వెళ్తున్నది. డబ్బులు లేక దొంగతనాలు కూడా చెయ్యడం జరుగుతున్నది. అందుకని ప్రభుత్వం అబ్కారీ శాఖ తక్షణమే మేలుకొని మత్తు పానీయాలు, డ్రగ్స్, గంజాయి, మద్యాన్ని నిషేధించాలి. వాటిని నిర్మూలించడం కొరకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనియెడల పట్టణ ప్రాంతంలో యువత గ్రామీణ ప్రాంతంలోని యువతను కూడగట్టి ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకులు కాశి, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు మధుసూదన్ , జిల్లా నాయకులు విజయ్ కృష్ణ, ఏరియా అధ్యక్షులు శ్రీహరి, సిపిఐ మాస్ లైన్ పార్టీ నాయకులు కె.అంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన విద్యాధికారి

**ఉప్పునుంతల, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పు నుంతల ప్రాథమిక బాలుర పాఠశాలను మండల విద్యాశాఖాధికారి చంద్ర శేఖర్ సందర్శించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను పరిశీలించి, విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్ చదివించారు. గణితంలోని చదుర్విద ప్రక్రియలను చేయించారు. స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలు ప్రదర్శించిన నాలుగవ తరగతి విద్యార్థులు పాతుకుల రిషిత్ కుమార్, ఆలూరి చంటి, ఐదవ తరగతి విద్యార్థి ఎదురిశెట్టి వరుణ్ తేజ్‌లను ఎంఈఓ అభినందించారు. ప్రస్తుతం 10వ తరగతి విద్యార్థులు చెప్పలేని విధంగా నాలుగు, ఐదు తర్వాత విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ ను సులభంగా, ధారాళంగా చెప్పే స్థాయికి వచ్చారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను ఈ స్థాయికి తెచ్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగించే ప్రయత్నంలో ఉన్న ఉపాధ్యాయులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. తమ పాఠశాలలో ఒక ఉపాధ్యాయ పోస్టు ఖాళీ ఉందని ఎంఇఓ చంద్రశేఖర్ దృష్టికి పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు తీసుకెళ్లారు. విద్యాధికారి చంద్రశేఖర్‌తో పాటు పాఠశాల హెచ్ఎం ఎం, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీతలు ఉన్నారు.



ఉప్పునుంతల బాలుర పాఠశాలలో విద్యార్థులచే పాఠాలు చదివిస్తున్న ఎంఈఓ

## ఘనంగా ఎర్రసత్యం 30వ వర్ధంతి



మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎర్రసత్యం వర్ధంతిలో పాల్గొన్న వివిధ పార్టీల బీసీ,ముదిరాజ్ నాయకులు,సభ్యులు

**భూత్పూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ముదిరాజ్ ముద్దు బిడ్డ, బీసీ నేత, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మఠారి సత్యనారాయణ(ఎర్రసత్యం) 30వ వర్ధంతిని భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల అభిమానులు, మత్స్యకార సంఘం సభ్యులు, బీసీ సంఘాల నేతలు, ముదిరాజ్ సంఘం సభ్యులు పార్టీలకతీతంగా భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి-44కూడలి లో ఘనంగా నిర్వహించారు. ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ముదిరాజ్ సంఘాల సభ్యులు మనెమోని సత్యనారాయణ, గొడుగు వెంకటరాజు, మేకల సత్యనారాయణ, జైదు శ్రీనివాసులు, పులగుర్ల మల్లేష్, ఎంకంపల్లి మల్లేష్, గంగాపురం రవికుమార్, ఆకుల వెంకటయ్య, ఆకుల రాములులతో పాటు బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పార్టీ ఇతర నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్ గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం రాములు, బోయిని కృష్ణయ్య, పట్నం శ్రీశైలం, ఆగిరి సత్యం, సత్తూర్ రాకేష్‌గౌడ్, లక్ష్మయ్య, చీపుర్ల తిరుపతయ్య, చీపుర్ల భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇస్తున్నట్లు సిఈఓ,సిబ్బంది రైతులకు తెలిపారు.రోజుల తరబడి తిరుగుతూ క్యూ లైన్లలో నిల్చున్నా ,పాసు పుస్తకాలు రోజుల తరబడి సొసైటీ లో లైన్ కు ఉంచినా యూరియా దొరక్కపోవడంతో మహిళలు,వృద్ధులు గోదాం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు.క్యూ లైన్లో గంటల కొద్దీ నిల్చొని ఓపిక లేక సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చిన కొద్దిపాటి యూరియాను పంపిణీ చేయడానికి సిబ్బంది ప్రయత్నిస్తే రైతులు తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగారు.ఇంతకు ముందు రోజు పాసు పుస్తకాలు క్యూలైన్ లో పెట్టిన రైతులకు ఇవ్వాలని,ఈరోజు వచ్చి క్యూలైన్ లో పుస్తకాలు పెట్టిన క్యూ లైన్‌లో ఉన్న రైతులకు ఎలా ఇస్తారని సిబ్బంది తో గొడవకు దిగారు.దీంతో సిబ్బంది చేసేదేమి లేక గంటల కొద్ది కాలయాపన చేశారు. సమాచారం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారిణి అఖిలరెడ్డి సహకార సంఘం వద్దకు చేరుకొని మల్లి రెండు మూడు రోజుల్లో ఇంకో రెండు లారీల యూరియా సర్కు వస్తుందని,మొత్తం ఒకేసారి పంపిణీ చేసి రైతులకు అందించేలా చూస్తామని చెప్పి రైతులకు నచ్చచెప్పి పంపించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు యూరియా కొరత పై మండిపడుతున్నారు.యూరియా పై ప్రణాళిక లేకపోవడం వల్లే తమకు యూరియా కష్టాలు వచ్చాయని రైతులు అంటున్నారు.ప్రభుత్వం పంటలకు సరిపడే యూరియా ఇవ్వాలని ఆయా గ్రామాలలో రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనికి తోడు గా కొందరు డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే విమర్శలువెల్లువెత్తుతున్నాయి.ఇదేఅదనుగా కొందరు వ్యాపారులు ధరలు ఇష్టానుసారంగా పెంచేసి అమ్ముతుండటంతో రైతులకు భారం తప్పడం లేదు.ప్రభుత్వాలు మారినా రైతులకు యూరియా కొరత తప్పడం లేదు. ప్రస్తుతం ఖరీఫ్‌లో వరి పంట సాగు చేసే రైతులకు ఎరువుల కొరత ముఖ్యంగా యూరియా కోసం నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూరియా కోసం రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. యూరియా నిలువ వచ్చిన రోజు సాయంత్రంలోపు పూర్తిగా అయిపోతుంది. తిరిగి నిలువ రావడానికి 5 లేదా వారం రోజుల సమయం వేచి ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

**-కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్**

**కల్వకుర్తి, ఆగస్టు12 ప్రభాతవార్త:** ఓట్ల చోరీపై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమం, అప్రజాస్వామికమని నాగర్‌కర్నూల్ డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ ఖండించారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీపై వినతి పత్రం ఇస్తామని శాంతియుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యగా విమర్శించారు. ఓట్ల చోరీపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయనడిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా భారత్‌జోడో, నప్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ ఓట్ల చోరీపై పోరాటం చేస్తున్నారు. శాంతియుత ర్యాలీ ద్వారా ఈసీకి వినతి పత్రం సమర్పించాలని భావించిన మా నాయకులను అరెస్ట్ చేయడం సరికాదు,దీనికి బీజేపీ ప్రభుత్వంమూల్యంచెల్లించుకోక తప్పదు అని నిజాముద్దీన్ వ్యాఖ్యానించారు.

## 16న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నారాయణ పేట టౌన్, ఆగస్టు12 ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలను ఈనెల 16వ తేదిన శనివారం సాయంత్రం 5 గం.లకు ఉట్టి కొట్టె వేడుకలు నిర్వహిస్తున్నట్లు చౌక్ బజార్ మిత్రమండలి కన్వీనర్ డా. హరి నారాయణ్ బట్టడ్ తెలిపారు. ఉదయం 10 గం.లకు సెంటర్ చౌరస్తాలో శ్రీకృష్ణ పరమాత్ముని చిత్రపటానికి పూజలు సాయంత్రం వివిధ పాఠశాలల చిన్నారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయాని భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకునేందుకు నేడే ఆఖరు

**- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్**

**మహబూబ్‌నగర్, ఆగస్టు12,ప్రభాతవార్త:** రైతుభీమా పథకానికి రైతులు దరఖాస్తు చేసుకునేందుకు నేడు ఆగస్టు 13 చివరి తేదీ అని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆగస్టు 13వ తారీకులోగా రైతు స్వయంగా వచ్చి మాత్రమే వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.రైతు భీమా పతకానికి.. రైతు వయస్సు ఆధార్ కార్డు ప్రకారము 18నుండి 59 సం.ల లోపు ఉండాలని, 2025 జూన్ 5వ తారీకు లోగా తాసిల్దార్‌తో డిజిటల్ సంతకం చేసి,రైతుకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కొత్త పట్టాదారు పాసుపుస్తకం వచ్చి ఉండాలి లేదా రెవెన్యూ శాఖ వారు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకం డ్రాఫ్ట్ ఆఫీస్ కాపీ అయినా వచ్చి ఉండాలని ఆయన తెలిపారు. రైతుకు ఎన్నిచోట్ల భూములు ఉన్నా, ఎన్ని పట్టాదారు పాసు పుస్తకాలున్నా ఒక్కసారి,ఒక్కచోట నుండి రైతుభీమా చేయించుకుంటే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు.ఇంతకుముందే రైతుభీమా చేయించుకుంటే మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**బిజినేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సీతారాం ఏచూరి 73వ జయంతిని నిర్వహించారు. మాట్లాడుతూ ఏచూరి చిన్నతనంలోనే విప్లవ భావాలను ఉనికి పుచ్చుకొని అంచలంచలుగా ఎదుగుతూ సిపిఎం జాతీయ కార్యదర్శిగా ఎదిగాడని అన్నారు. దేశంలో లౌకిక శక్తుల ఐక్య సంఘటనకు జీవించి ఉన్నంతకాలంఎనలేని కృషి చేశాడని అందులో భాగమే యూపీఏ 1 ఏర్పాటుకు నాంది పలికిందని అన్నారు.దేశంలో మతోన్మాద శక్తుల ఆగడాలను అరికట్టినప్పుడే ఏచూరి కిచ్చే ఘనమైన నివాళిఅని అన్నారు నెలరోజులపాటు ఏచూరి గారి జయంతి సభలను నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోనాసి శుభాకర్ చంద్రశేఖర్ మల్లేష్ సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ శిల్పి బైరోజు

**బైరోజు చంద్ర శేఖర్‌ను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో "ప్రతిభా పురస్కారం" అందుకున్న వనపర్తికి చెందిన శిల్పి బైరోజు చంద్ర శేఖర్‌ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో విభిన్న రంగాలలో ప్రతిభను సాధించిన కళాకారులు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారు వెలుగులోకి రావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చంద్ర శేఖర్ చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడంకొత్త ఉత్సాహాన్నిస్తుందని ఎస్పీ కొనియాడారు. శిల్పిగా,సాహితీవేత్తగా,పరిశోధకుడిగా బహుముఖీయమైన ప్రతిభ కనపరిచిన బైరోజు చంద్ర శేఖర్ మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఎస్పీ తమ ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ. కృష్ణయ్య, స్పెషల్ బ్రాండ్ సిఐ, నరేష్, వనపర్తి జిల్లా విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు,మారోజు తిరుపతయ్య,బి.యాదగిరి,మాజీ కౌన్సిలర్,బ్రహ్మాచారి, సుగుణబ్రహ్మయ్య, సత్యం,ఈశ్వరాచారి, శ్రీనివాసులు,డా.శ్యాంసుందర్,రమేష్,రామ్మోహన్, యాదగిరిచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవం

**ఉప్పునుంతల, ఆగస్టు 12 ప్రభాతవార్త:** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పద్మశాలి కుటుంబ సభ్యులతో కలిసి అచ్చంపేట పట్టణంలోని సీతారాళ్ల గుట్టకు వెళ్లి వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో శివునికి అభిషేకం చేసి అనంతరం వనమహోత్సవ కార్యక్రమానికి భారీగా వెళ్లి మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం పద్మశాలి మహిళలు బతుకమ్మలు వేసి వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, పులిజాల రమేష్, గంజి రమేష్, దాసు శ్రీనివాసులు, మాకం సైదులు, కుకుడాల శ్రీనివాసులు, సాక వెంకట్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సహకారంతో హైదరాబాదులో జాంబవ భవన నిర్మాణం

**వనపర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** త్వరలో హైదరాబాద్ మహానగరంలో ఎంఈఎఫ్ ఇరు రాష్ట్రాల ఉద్యోగుల సహకారంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సేవలకు గుర్తుగా జాంబవ భవన నిర్మాణం చేపట్టబోతున్నామనిమాదిగ ఉద్యోగుల సమాఖ్యజాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఎంఈఎఫ్ ఉద్యోగస్తులు బంకలి మన్యం, అనితకు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ఎంఈఎఫ్ ఉద్యోగులు పద్మశ్రీ కృష్ణ మాదిగ సమాజానికి ,సొంత వర్గానికి చేసిన సేవలకు గాను ప్రతి ఉద్యోగి తమవంతు సహకారంఅందించాలని,అందులో భాగంగానే ఇరు రాష్ట్రాల్లో ఎంఈఎఫ్ సభ్యత్వ నమోదుతోపాటు జాంబవ భవననిర్మాణం కొరకు ఎంఈఎఫ్ ఉద్యోగుల నుండి డొనేషన్స్ సేకరిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సిరీన్‌కుమార్,ఎమ్మార్పీఎస్ సీనియర్‌నాయకులు కేశపాగకేశవులు, గంధం భగవంతు పాల్గొన్నారు.

## ముందస్తుగా బీజేవైఎం నాయకుల అరెస్ట్

**ఖిల్లాగణపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** హైదరాబాదులో ఇటీవల ఆలయాల పైన జరిగిన దాడులను ఖండించేందుకు మండల కేంద్రం నుండి మంగళవారంహైదరాబాద్ బయలుదేరిన బీజేవైఎం నాయకులు గోపి ముదిరాజ్, వేణు బజరంగ్దళ్ నాయకులు మాధవ్, బెస్త శ్రీనివాసులను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**◆ యూరియా కోసం రైతులెవరు అధైర్య పడవద్దు**

**◆ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఆగస్టు12 ప్రభాతవార్త:** గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని, యూరియా కోసం రైతులెవ్వరు అధైర్య పడొద్దని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచించారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఇరిగేషన్, విద్యుత్ ,వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. యూరియా దొరకడం లేదని కొందరు వదంతులు సృష్టిస్తున్నారని, ఆ వదంతులను నమ్మి యూరియా దొరకదని చాలా మంది తమ దగ్గర ఎక్కువ మొత్తంలో స్టాక్ చేసుకుంటున్నారన్నారు. రైతులకు సరిపడే యూరియా సకాలంలో అందించే బాధ్యత మాది,రైతులెవ్వరు అధైర్యపడవద్దని, రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఏ సమస్య వచ్చిన నాకు నేరుగా ఫోన్ ద్వారాగాని,మెసేజ్ ద్వారాగాని తెలియజేయవచ్చని తెలిపారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు గ్రావిటీ కెనాల్ పని పూర్తయిందని, ఈ గ్రావిటీ కెనాల్ ద్వారా గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాలతో పాటు, 20 గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు.భారీ వర్షాల పట్ల దేవరకద్ర నియోజకవర్గ రైతులు, ప్రజలు, అప్రమత్తంగా ఉండాలని, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,కురుమూర్తి స్వామి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో మినీ స్టేడియం నిర్మాణం

**◆ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**



ఆత్మకూరు జాతర మైదానంలో మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్

**ఆత్మకూర్ ఆగస్టు 12, ప్రభాతవార్త;** మొత్తం నియోజకవర్గంలోని ఆత్మకూర్, అమరచింత మున్సిపల్ పట్టణాలలో నూతనంగా నిర్మించనున్న ఇండోర్ మరియు మినీ స్టేడియం నిర్మాణాలను అంతర్జాతీయ స్థాయిలోరూపొందించనున్నట్లుగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ,మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం ప్రాంగణంలో ఐదుకోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టనున్న మినీ స్టేడియం నిర్మాణం పనులను నెల రోజుల్లోగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అడిగిన వెంటనే మినీస్టేడియం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించినందుకు మంత్రి వాకిడి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. అమర్‌చింతపట్టణంలో రెండు కోట్ల నిధులతో ఆత్మ కూరు పట్టణంలో ఐదు కోట్ల రూపాయల నిధులతో మినీ స్టేడి యం నిర్మాణాలను తక్షణమేపూర్తి చేసేందుకు విద్య ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.అనంతరం ఈనెల 25న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ స్టేడియంలోని టెన్నిస్ క్యాంప్లో నిర్వహించనున్న సూపర్ హెల్త్ స్పెషాలిటీ గోడపత్రికను మంత్రి విడుదల చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శసురభి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ సోనీ బాలాదేవి, జిల్లా అధికారులు స్థానిక ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండేళ్లుగా నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి పనులు

**◆ త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే ఆందోళనలు ఉధృతం**

**◆ బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న బీసీ పొలిటికల్ రాష్ట్ర చైర్మన్ రాచాల



మాట్లాడుతున్న రాచాల యుగంధర్

**పెబ్బేరు, ఆగస్టు12 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలో చెలిమిల్ల శేరిపల్లి మధ్యలో నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి పనులను రెండేళ్ల గడుస్తున్నా వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో చెలిమిల్ల గ్రామశివారులోని కొల్లాపూర్ ప్రధాన రహదారి ప్రయా ణికులు, వాహన చోదకులకు నరకప్రాయంగా మారిందని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల శివారులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన జేఏసీ బృందంతో కలిసి పరిశీలించి, సంబంధిత అధికా రులతో బ్రిడ్జి నిర్మాణ పనులను ఆగడానికి గల కారణాలపై ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు వర్షాకాలాలు వచ్చిపోతున్నా చెలిమిల్ల శివారులో వాగుపై రూ.7.50 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కొల్లాపూర్ నుంచి కర్నూలు వెళ్లాలంటే ఉన్న ఒకే ఒక్క ప్రధాన రహదారి ఇదేనని, అలాంటి దీనిని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు.దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది స్టూడెంట్స్ ఈ రహదారి మీదుగానే ప్రాణాలు అరచేత పెట్టుకొని ప్రయాణిస్తున్నారని, వాగు పొంగితే అవతలి గ్రామాలకు పెబ్బేరుకు రాక పోకలు నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇటీవల కొల్లాపూర్లో ఓ మీటింగుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో నామ మాత్రపు మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపు కొన్నారని ఫైర్ అయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, చెలిమిల్ల రామన్‌గౌడ్, మ్యాదరి రాజు,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

**మద్దూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల సమక్షంలో క్రీడా సామాగ్రిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడానిధిలో భాగంగా మంజూరు చేసిన రూ. 25 వేల క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో క్రీడా నిధి ద్వారా రూ. 25వేలను కేటాయించడము అభినందనీయమన్నారు. ఈ అవకాశాలను క్రీడాకారులు ఉపయోగించుకొని క్రీడలలో రాణించాలన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించబడుతుందని పేర్కొన్నారు. కేటాయించినటువంటి పీరియడ్లో క్రీడా సామాగ్రిని ఉపయోగించుకుని సాధన చేయాలన్నారు.సాధన అనంతరం వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, వెంకట్ రాములు, భీమ్సేన్, కె.శ్రీనివాస్, ఆనందం, రంగ శ్రీనివాస్, రామకృష్ణ, హనుమంతు, సుజాత, వరలక్ష్మి, పీడీ కతలప్ప, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**కృష్ణ, ఆగస్టు12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం కున్సి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం ఎస్బివై, పిఎంజెజెబివై, ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన మొదలగు కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆయన వివరించారు.అలాగే ఈ మధ్య కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిస్తూ అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్, ఏపీఎం బసవరాజ్, వివోఏ నర్సప్ప ఉన్నారు.



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం



రాఘవేంద్రస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## నేత్రపర్వంగా రాఘవేంద్ర స్వామి మహారథోత్సవం

**నారాయణపేట టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని రాఘవేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఉత్తరారాధనో త్సవాలను పురస్కరించుకొని మహారథోత్సవ వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగాప్రత్యేక పూజల తోపాటు సుప్రభాతం నిర్మల్యం పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ భజన పల్లకి సేవా మహిళల కోలాట విన్యాసలతో భజన సంకీర్తనల మధ్య మహా రాథోత్సవం కనకాభిషేకం మహా నైవేద్యం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారి,అనిల్ దేశాయి,శ్రీపాద్,జ్యోషి, రఘు, ప్రేమ్, అజిలపూర్ రాఘవేంద్ర, బీంషన్ రావ్, శేషు, సీతారామరావ్, ధరణిధర్, గోపినాథ్,మంజునాథ్, జ్యోషి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతను అవర్చుకోవాలి



మాట్లాడుతున్న గురువు నీలకంఠపట్టాదార్య స్వామిజీ

**మద్దూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అధ్యాత్మికతను అవర్చుకొని ప్రశాంతమైన జీవనం కొనసాగించాలని కురిపినిశెట్టి (జాంద్ర) సమాజం కుల గురువు నీలకంఠపట్టాదార్య స్వామిజీ తెలిపారు.మంగళవారం మద్దూరు పట్టణానికి రావడంతో స్థానిక పాతబస్టాండ్ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి మేళతాళాలు, భజన మధ్య జాంద్ర సమాజం స్వామిజీని ఊరేగింపుగా నీలకంఠస్వామి దేవాలయంకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా నీలకంఠస్వామికి స్వామిజీ ప్రత్యేకాభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తి ప్రవచనాలను బోధించారు.శ్రావణంలో ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ఏ కార్యం చేపట్టినా శుభం కలుగుతుందన్నారు. అనంతరం జాంద్ర సమాజంభక్తులు స్వామికి పాదసేవ చేశారు. కార్యక్రమంలో కుల పెద్దలు సంజీవ్, భాస్కర్, రవికుమార్, రమేష్, శ్రీనివాస్, అంజయ్య,చంద్రశేఖర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక

**విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు : ఎస్ఇ టి.వెంకటరమణ**



ఎస్ఇ టి. వెంకటరమణ

**నారాయణపేట ప్రతినిధి, అగస్టు12 ప్రభాతవార్త:** విద్యుత్ విని యోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14 న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్( ఎస్.ఈ) టి. వెంకటరమణ ఒ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్ రెడ్రెసెల్ ఫోరం 1 సి.జీ.ఎం.మెంబర్ ఫైనాన్స్ రామాంజనాయక్ ఇండిపెండెంట్ మెంబర్ ఎస్.కె. కె.వెంకట హైదరాబాద్ వారి నేతృత్వంలో నిర్వహిస్తారని స్థానిక ఎస్ఈ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడే అంతరాయాలతోపాటు, సరఫరాలో ఏర్పడే హెచ్చు తగ్గులను ఈ వినియోగదారుల పరిష్కారవేదికలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు.నూతన విద్యుత్ మీటర్ల సమస్యలు, కొత్త సర్వీ సులు ఇచ్చుటలోజాప్యం,యాజమాన్యం పేరు బదిలి సర్వీసులో మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం తదితర అంశాలపై ఈ వినియోగదారుల పరిష్కారవేదికలోనారాయణ పేట జిల్లా విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, విద్యుత్ పరమైన ఏ సమస్య ఉన్న ఈ వేదికలో వినియోగదారులు ఫిర్యాదు చేయాలంటే తమ ఆధార్ కార్డు కరెంట్ బిల్లు రసీదు ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకా శాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణపేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యంకు ఘన నివాళి



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 30వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల భీమయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం సేవలను ఆయన కొనియాడారు. పేద ప్రజల ఆశాజ్యోతిగా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం నారాయణపేటకు ఎంతో అత్యంత ప్రియమైన నేతగా ఇక్కడి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన గుర్తు చేశారు.అంతేకాకుండా నారాయణపేట ముదిరాజ్ సంఘం నాయకులను రాజకీయాలలో ఎలా మెలగాలో ప్రజలు ప్రజల సమస్యలను ఎలా పరిష్కరించాలో వారికి అర్థమయ్యే విధంగా కృషి చేసిన మహాగొప్ప నేత అని ఆయన అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేటనియోజకవర్గంలోని కొంతమందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. ఆయన లేని లోటును ఎవరు తీర్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరూర్ నాగరాజ్,పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, ఆర్టిఏ డైరెక్టర్ పోషల్ రాజు, టిడిపి సీనియర్‌నాయకులు ఓం ప్రకాష్, నాయకులు బాపిరెడ్డిపల్లి, రాము, పల్ల వెంకట్ రాములు, పోలేముని కృష్ణ, మారుతి, వకీల్ ప్రశాంత్, కుంటిమారి అశోక్, సంతోష్, పి.సతీష్, బోపుల రాజు, నారాయణ,గోపి, పళ్ళరఘు, బొంబాయి బాలాజీ, యాబన్న, చౌదరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఎర్రసత్యంకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, ఆగస్టు 12 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం 30వ వర్ధంతి వేడుకలు మంగళవారంఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మొగులప్ప,తిప్పన్న,వన్నాడి చంద్రకాంత్, రవికుమార్, వెంకట్ రాములు, మాణిక్యప్ప, నర్సింలు, మైపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఎర్ర సత్యం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్‌గౌడ్**



ఎర్ర సత్యానికి నివాళులర్పిస్తున్న రాచాలా యుగంధర్ గౌడ్ బృందం

**పెబ్బేరు, ఆగస్టు12 ప్రభాతవార్త:** స్వర్గీయ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్నిపర్వతం అని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకి అన్యాయం జరిగితే సత్యం అన్న వెంటనే స్పందించి న్యాయం చేసేవారని, ప్రజలే కుటుంబంగా భావించి, జీవితం మొత్తం పేదల కోసమే పనిచేశారని కొనియాడారు. బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో ఎర్ర సత్యం విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు.సత్యమన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలనీ కోరారు.ఈకార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శిబత్తులజితేందర్, ఆర్టీఐవిభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు, యశ్వంత్,జనార్ధన్ గౌడ్, రాజుగౌడ్, నరసింహ పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బిజినపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కాకనూరి రాములు కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుడి ఇంటికి వెళ్లి రాములు చిత్రపటానికి నివాళులర్పించారు.బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. రాములు కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, చిన్నారెడ్డి,మహేశ్వర్‌రెడ్డి, శీర్ణం బాలస్వామి, కృష్ణయ్య ఉన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు శ్రీగెల్వలాంబ మాత

- కొలిచిన భక్తుల కొంగు బంగారం
- ఊరంతా కాపాడే తల్లి శ్రీగెల్వలాంబ
- ఈ నెల 13 నుంచి 17 వరకు గెల్వలాంబ మాత ఉత్సవాలు

**వంగూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బోనాల జాతర అనగానేతెలంగాణ రాష్ట్రంలో గండిపేట్...లష్కర్, గోల్కొండ బోనాలు ప్రజలకు గుర్తుకొస్తాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మహిమ కలిగిన అమ్మవారు గెల్వలాంబ మాత ఉత్సవాలు శ్రావణమాసంలో వారం రోజుల పాటు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా అమ్మవారి ఉత్సవాలకు పేరు ప్రఖ్యాతి లేకున్నా... ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం పేరు, ప్రఖ్యాతిని గడిస్తూ బోనాల పండుగ కన్నుల విందుగా, అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. సూర్యుడిని బొట్టుగా పెట్టి పులిపై సవారి చేస్తూ సమస్త జనవాహినికిభక్త ప్రవాహ మహంకాళివై దర్శనమిచ్చే నీరూపం.. దర్శించ మాకు జన్మధన్యం. నీ రూపు తలుచు భక్త జనుల జన్మధన్యం. శూలధారిణివై, గెల్వలాంబమాతగా మమ్ము కరుణించి కాపాడుతూ మాఇష్టదైవంగా పేరొందినవమ్మా కత్తి పట్టి, శూలం పట్టి భక్తుల శతకోటి మొక్కులు తీర్చి భక్తుల శత్రువుని కోరే అమ్మ గెల్వలాంబమాత. రక్కసి మూకల పనిపట్టగానీ మూక్కోటి రూపానికి మాశత కోటిదండాలు. శ్రావణమాసంలో అమ్మవారిబోనాలను వంగూరు మండల కేంద్రంలో భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో, పచ్చికుండభోనంలో నైవేద్యాన్ని చేసి అమ్మవారికి సమర్పిస్తారు. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగు బంగారంగా నిలిచి ఈ ప్రాంత ప్రజల అరాధ్య దైవంగా మారిన అమ్మవారు శ్రీశ్రీశ్రీ గెల్వలాంబ మాత. వంగూరు మండలం, గ్రామానికి ఏ ఆపద వచ్చిన తల్లి అని మదిలో తలుచుకుంటే చాలు భక్తుల పాలిట ఇలవెల్పై ఎంతటి సమస్య అయిన పారద్రోలా అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత. ఊరంతా కాపాడేందుకు కావలా ఉంటూ గ్రామ దేవతగా కొలువబడుతున్న శ్రీగెల్వలాంబ మాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యంత పేరుగాంచిన అమ్మవారు శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి. శిథిలావస్థలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని గత మూడు సంవత్సరాల క్రితం ఆధునిక హంగులతో అమ్మవారి ఆలయాన్ని నిర్మించి భక్తులను కనువిందు చేసేలా రంగులు, విద్యుద్దీపాలు, పోతురాజుల ఆటలతో అమ్మవారికి భోనాలు సమర్పించుట. తెలంగాణ సాంస్కృతి సంప్రాదాయాలతో కళాకారులచే ఆటపాటలు. తెలుగుదనం కంటికి కనిపించేలా ఆడ పడుచుల బ్రతుకమ్మలు. పల్లెటూరి సంప్రదాయాన్ని కనువిందు చేసేలా యువకులు కోలాటాలతో అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేస్తారు. మండలానికి చెందిన ఆడపడుచులు ఏ గ్రామంలో ఉన్న అమ్మవారి బోనాలకు వచ్చి ముడుపులు, బోనాలు సమర్పించడం అనవాయితీగా కొనసాగుతుంది. అమ్మవారినిదర్శించుకోకపోతే అరిష్టం జరుగుతుందని ఈ ప్రాంత ప్రజల ప్రగాఢ నమ్మకం. ఈ తరుణంలోనే వంగూరు మండలంలో కొలువుదీరిన శ్రీగెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి 17 వరకు అంగరంగా వైభవంగా కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు, ప్రయాణీకులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా కల్వకుర్తి, అచ్చంపేట ఆర్టీసీ డిపోల నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రతి బస్సు వంగూరు గేటు వద్ద నిలిపేందుకు అనుమతులు తీసుకున్నారు.



**అమ్మవారి విశిష్టత :** వంగూరు మండల కేంద్రంలో అమ్మవారు కొలువు దీరడానికి పూర్వీకులు చెప్పిన చరిత్ర ఆధారంగా అమ్మవారు ఇక్కడ కొలువు దీరడానికి పూర్వం వంగూరు తాలూకాలో వేరే సంస్థనాధీశులు దండయాత్ర చేసి ఇక్కడి పశు సంపదను, ధన ధాన్యాలను దోచుకొని వెళ్తుండగా ప్రజలంతా గెల్వలాంబ మాతకు పూజలు చేసి మా పశువులను, మా ధన ధాన్యాలను మాకు తిరిగి ఇప్పించమని కోరగా అమ్మవారు తన అద్భుతమైన శక్తితో ఆ పశువుల రూపు రేఖలు నల్లవి తెల్లవిగాను, తెల్లవి నల్లవిగాను, బిల్లకొమ్ములను పిల్ల కొమ్ములుగా మార్చడంతో ఆ సంస్థనాధీశులు పశువులు, ధన ధాన్యాలు మావి కాదని వారు నిర్ధారించుకొని అక్కడే వదిలేసి వెళ్లారని పూర్వీకులు చెప్పిన చరిత్ర. దాంతో శ్రీ గెల్వలాంబ మాత అమ్మవారిపై ఈప్రాంత ప్రజలకు ప్రగాఢవిశ్వాసం ఏర్పడింది. అ రోజునుంచి నేటివరకు శ్రావణమాసం బహుళ పంచమి రోజుప్రతి సంవత్సరంఅమ్మవారికి పూజలు, బోనాలు, బోనాల ఊరేగింపు, ఆలయం చుట్టు కాడేద్దుల బండ్ల ప్రదర్శనలు చేస్తూ అమ్మవారి మన్ననలు పొందుతున్నారు.

**బ్రహ్మోత్సవాల వివరాలు:** ఈ నెల 13న (బుధవారం)ఉదయం6గంటలకు మేల్కొలుపు, తోరణ అలంకరణ, మంగళ వాయిధ్యాలతో ధ్వజారోహణం, గణపతి పూజ, నవగ్రహపూజ, అఖండ దీపారాధన, నిత్యార్చన, అమృతాభిషేకం, మంగళ హారతి, ఉదయం 10గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం, సాయంత్రం 4గంటలకు నజార్ బోనాలు, వైశ్యుల బోనాలు, బండ్లు, వాహనాలు, వివిధ అలంకరణతోఅమ్మవారి ఆలయం చుట్టు తిరుగును. రాత్రి పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం, భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించనున్నారు. 14న (గురువారం) గండ దీపములు, అమ్మవారికి భక్తుల ముడుపులు, అమ్మవారి దర్శనం, 3గంటలకు పద్మశాలుల, రెడ్లు, బోయ, గౌడ్స్, యాదవుల బోనాలు, ఇతర గ్రామస్తులబండ్లు తిరుగును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మలు నిర్వహించబడుతాయి. 15న (శుక్రవారం) అర్చన, గండదీపములు, తలానీలాలు, ముడుపులు, సాయంత్రం తెలుగువారిబోనాలు, బండ్లు తిరుగుతును. రాత్రి భజనలు, కోలాటాలు, హరికథలు, బతుకమ్మ, అధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహించబడుతాయి. 16న (శనివారం) తెల్లవారుజామున 4గంటలకు రథోత్సవ కార్యక్రమం, రాత్రికి శ్రీ కృష్ణ జననం, డోలారోహణం, జోల పాటలు, భజనలు, నిర్వహించనున్నారు. 17న (ఆదివారం) సాయంత్రం చిన్నారి బాలబాలికలచే శ్రీకృష్ణ గోపిక వేషాధారణ, యాదవులచే ఊట్లు కొట్టుట. బహుమతుల ప్రధానోత్సవం, తీర్థప్రసాదాలు, పెద్ద మంగళహారతితో బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుంది. వంగూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ నకినమోని శేఖర్ ముదిరాజ్ తెలిపారు.



అమ్మవారి ఆలయం, తేరు

**ఆలయ అభివృద్ధే ధ్యేయం: ఆలయ చైర్మన్**

ఈ యేదాది అమ్మవారి ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని ఆలయ చైర్మన్ నకినమోని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆలయఅభివృద్దే లక్ష్యంగాముందుకు సాగుతూ మరింత అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ముందస్తు అరెస్టులు సమంజసం కాదు

**తెలకపల్లి, ఆగస్టు12 ప్రభాతవార్త:** బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సమంజసం కాదని మండలం భాజాప నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు చీకటి దినముగా భావించవలసిన అవసరం ఎంతైనా ఉందని గతవారం రోజుల కిందట హైదరాబాదులో అమ్మవారి గుడిని కూల్చిన సంఘటన తీరు బాగాలేదని అందులో భాగంగా మంగళవారం హైదరాబాదులోని అమ్మవారి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహిం చేందుకు భారతీయ జనతా పార్టీ విశ్వహిందూ పరిషత్ లు తలపెట్టిన కార్యక్రమానికి వెళ్లకుండా ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసిందని ఇది ఎంతవరకు సమంజసము అని అన్నారు. ఏళ్లనాటి మందిరాన్ని కూల్చడము మీ వంతే దీపము పెట్టడానికి వెళితే అరెస్టు చేయడము మీ వంతేనా ఇది ఎక్కడి సంస్కారము తెలంగాణ రాష్ట్రము ఎక్కడ వెళుతున్నది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరికి నిదర్శనముఅని విమర్శించారు. అరెస్టులతో న్యాయాన్ని అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి, విశ్వహిందూ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు దురదృష్టకరం

### బిజెపి మండలధ్యక్షులు గువ్వని నవీన్

**లింగాల, ఆగస్టు12 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ పెద్దమ్మ తల్లిగుడిదగ్గర కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు మేరకు లింగాల మండలం నుండి బిజెపి శ్రేణులు వెళ్తారనే సమాచారంతో ముందస్తుగా బిజెపి నాయకులను మంగళ వారం పోలీసులు అరెస్ట్‌లు చేసి లింగాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ బిజెపి మండలాధ్యక్షులుగువ్వని నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెద్దమ్మ తల్లి గుడి దగ్గర కూల్చివేతలు చేపట్టడాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించాయి. హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడుకోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో హిందువులకు కాంగ్రెస్ పాలనలో స్వేచ్ఛలేదని, ఆలయకూల్చివేతకు పాల్పడిన అధికారుల పైన చర్యలు తీసుకోకుండా బిజెపి నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి గుడులపైన దాడులు కూల్చివేతలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. పోలీసులు ముందస్తుగా అత్తినారపు సాయి సాగర్, ఉలెన్ మహేష్, రాకేష్ లను అరెస్టు చేశారు.

## హిందూవాహిని నాయకుల అరెస్టు

**పెబ్బేరు, ఆగస్టు12 ప్రభాతవార్త:** హిందువుల వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్క హైందవుడు తిప్పి కొట్టాలని పెబ్బేరు పట్టణ హిందు వాహిని నాయకులు అన్నారు. హైదరాబాదులోని పెద్దమ్మ గుడి కూల్చిన సందర్భంగా మంగళవారం నాడు హిందూ సంఘాల పిలుపుమేరకు పెద్దమ్మగుడి వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వాహణకు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చింది. కుంకుమార్చనకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలివేశారు. ఈ అరెస్టులతో హిందువుల ఐక్యతను, మనోభావాలను, దెబ్బతీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటేపెద్దమ్మ గుడిని పునర్నిర్మాణం చేపట్టి హిందువుల మనోభావాలను కాపాడాలన్నారు. హిందువుల వ్యతిరేక చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా మానుకోవాలని వారు హెచ్చరించారు. ముందస్తుగా అరెస్ట్అయినవారిలో చింతకాయల సురేష్, శ్రీకాంత్, శివ చారి, గిరీశ్వర్‌గౌడ్, ఫణిందర్, శివకుమార్ ఉన్నారు.

## జడ్చర్ల పోలీస్‌కు విద్యార్థి అప్పగింత

**జడ్చర్ల, టౌన్, ఆగస్టు12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ కేంద్రంలోని బాల కార్మికుల హాస్టల్ నుండి పారిపోయి జడ్చర్ల బస్టాండ్ లో అనుమాస్పదంగా తిరుగుతున్న విద్యార్థిని ఆర్టీసీ సిబ్బంది గమనించి స్థానిక జడ్చర్ల పోలీసులకు అప్పగించారు. ఆ బాలుడు మక్తల్‌కు చెందిన 14ఏళ్ల సాయిధర్మ తేజరెడ్డి అని మంగళ వారం బస్టాండ్ లో తిరుగుతూ ఉండగా జడ్చర్ల డిపోలో ఉన్న ఆర్టీసీ కానిస్టేబుల్ లింగంపేట్ నర్సింహులు అదుపులోకి తీసుకుని విచారించగా మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేస్ నమోదు అయినట్లు తేలింది. ప్రస్తుతం సాయిధర్మ తేజ జడ్చర్ల పోలీస్ స్టేషన్ అప్పగించినట్లు ఆర్టీసీ కానిస్టేబుల్ లింగంపేట్ నర్సింహులు తెలిపారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

### - మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి హెచ్చరిక

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు12, ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల్లో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులతో సంప్రదింపులో ఉండాలని సూచించారు. తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలు లేదా కాజ్‌వేలను దాటరాదని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి రోడ్లపైకి నీరుచేరే అవకాశం ఉన్నందున, కాలినడకన లేదా వాహానాలతో రహదారులు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దనిహెచ్చరించారు. అలాగే నదులు, వాగులు, వంకల వద్దకు చేపల వేటకు వెళ్ళకూడదని, పశువులను కాయడానికి కూడా ఆ ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. సాధ్యమైనంతవరకు అత్యవసరసమయాల్లో తప్ప మిగిలిన సమయాలలో బయటకు రాకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు12, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 53 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆపడం లేదని ఆయన గుర్తుచేశారు. సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నాయకులు, సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, మాధవరెడ్డి, గోవింద్ యాదవ్, రాజుగౌడ్, పోతన్‌పల్లి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## చాకలోనిపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

**దామరగిద్ద, ఆగస్టు 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలో చాకలోనిపల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్, పంచాయత్ సెక్రటరీ రమీజా బేగం, ఏఈఓ అజయ్ కుమార్, వెంకట్రాములుగౌడ్ పోలీస్ హెడ్‌కానిస్టేబుల్, పారలీగల్ వాలంటీర్, కృష్ణవేణి, ఇందిరమ్మ, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపీ, మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**పరిశ్రమల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకవాలి:** పరిశ్రమలలో భద్రతా పరంగా ప్రమాణాలు తనిఖీ చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనివివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోవి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా ఫైర్ ఆఫీసర్, బిలీ ఇండస్ట్రీస్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బాయిలర్ ఇన్స్పెక్టర్, అలాగే బల్క్‌డ్రగ్, ఫార్మా, ఫార్ములేషన్ ఫ్యాక్టరిప్రతినిధులు పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరుకున్న భూ నిర్వాసితుల రిలే దీక్షలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పాదయాత్ర ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అయినా ప్రభుత్వం స్పందించని పక్షంలో చలో కొడంగల్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలలో కానుకుర్తి మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి మాట్లాడారు బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. ఇంటికో ఉద్యోగము ఇవ్వాలన్నారు. భూ నిర్వాసితుల సంఘం కానుకుర్తి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి భూ నిర్వాసితుల సంఘం గ్రామ నాయకులు చంద్రశేఖర్ అశోక్, యం.ఆశప్ప, యు.అశోక్, దానప్ప ,అన్వర్, చంద్ర శేఖర్, బి.అశోక్, జైపాల్‌గౌడ్, రాములు, వెంకటప్ప, మాశప్ప, అబ్దుల్ వహీద్, చాకలి నర్సప్ప, హైమత్, హన్మయ్యగౌడ్, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటలు భారీ వర్ష సూచన

**మొదటి పేజీ తరువాయి భాగం.**

వ్యవసాయ శాఖ, మిషన్ భగీరథ శాఖలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాజ్ వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, బాలానగర్, జడ్చర్ల, భూత్పూర్ హైవే వద్ద ట్రాఫిక్ జాంలు ఏర్పడకుండా చూడాలని అన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్లు, మొబైల్ వాహానాలతో సిద్ధంగాఉండాలని అన్నారు. పొంగి పోర్లే వాగుల, కాజ్ వేలు, బ్రిడ్జీల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని,.అగ్నిమాపక శాఖ ఎస్.డి.అర్.టీమ్ లను సిద్ధంగా ఉంచాలని అన్నారు. వర్షాలవల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కలెక్టోంట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు 08542 241165 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని. అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

## ఎర్ర సత్యం లాంటి ధైర్యశాలి మళ్లీ జన్మించలేదు

**- రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**

**- ఎమ్మెల్యే యెన్నంతో కలిసి మహబూబ్‌నగర్‌లో ఎర్రసత్యం విగ్రహానికి నివాళి**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎర్ర సత్యం లాంటి ధైర్యశాలి మళ్లీ జన్మించలేదు అని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు. ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని ఎర్ర సత్యం విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా కర్నాటక, మహారాష్ట్రల్లో సైతం ఎర్ర సత్యం పేరుమీద బ్రతికిన వాళ్ళు చాలా మంది ఉన్నారని ఆయన చెప్పారు. ఎర్ర సత్యం ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్‌పి వెంకటేష్, మారే పల్లి సురేందర్‌రెడ్డి సిజే బెనహార్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఆడిన మైదానం

- ఇప్పుడు నా చేతుల మీదుగా అభివృద్ధి: మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి
- మక్తల్ మినీ స్టేడియంలో క్రీడా అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం
- వాకింగ్ ట్రాక్ నుంచి టెన్నిస్ మైదానం వరకు మక్తల్ స్టేడియానికి నూతన వసతులు

**మక్తల్ టౌన్, ఆగస్టు12 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో వివిధ క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి నేడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాకింగ్ ట్రాక్, కోకో, వాలీబాల్, టెన్నిస్ మైదానాలు సహాపలు క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం పలు క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, ఎండీ సోనీ బాలదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మంత్రి వాకిటి శ్రీహరి

# నేను ఎప్పుడూ అవినీతి చేయలే..

- జడ్చర్ల నల్లకుంట ఎక్కడుందో నాకు తెలియదు
- అనిరుధ్‌రెడ్డి హయాంలో జడ్చర్ల 30 ఏండ్లు ముందుకు..
- మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్‌రెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు12, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈరోజు వరకు ఇసుక రవాణాలో ఎక్కడా జోక్యం చేసుకోలేదని, నల్లకుంట చెరువును కబ్జాల నుండి కాపాడిందే అనిరుధ్‌రెడ్డి అని, నవాబుపేట మండలం చౌడూరు లో కొనుగోలు చేసిన 4.18 గుంటల భూమిలో ఎలాంటి వివాదాలు లేకపోయినా తనపై తప్పుడు ఫిర్యాదులు చేసారని ఎమ్మెల్యే సోదరుడు మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో 30 ఏళ్ల వెనక్కి పోయిన జడ్చర్ల అభివృద్ధిని అనిరుధ్ రెడ్డి 30ఏళ్ల ముందుకు తీసుకుపోయారని కితాబిచ్చారు. మరో ముప్పై ఏళ్ల పాటు అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే కొనసాగాలని జడ్చర్ల ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల కేంద్రంలో జనంపల్లి దుష్యంత్‌రెడ్డి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి, ఇటీవలి కాలంలో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగానే దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో తాను ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని, ఏ విషయంలోనూ తప్పు చేయలేదని స్పష్టంగా చెప్పగలనని అన్నారు. ఎమ్మెల్యే ప్రమేయంతో కొత్తపల్లి వాగు నుంచి ఇసుక తరలింపు జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి కొత్తపల్లిలో ప్రైవేట్ పట్టా భూమిలో సంబంధిత యజమానులు మైనింగ్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతి పొంది, జిల్లా కలెక్టర్ ద్వారాఅనుమతి తీసుకొని పూర్తిగాలీగల్‌గా ఇసుక తరలింపు చేయడం జరిగిందని చెప్పారు. ఇది ప్రైవేట్ భూమి ఎమ్మెల్యే గారికి ఏవిధమైన సంబంధం లేదని దుష్యంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల నల్లకుంట భూకబ్జా ఆరోపణ, జడ్చర్లలో నల్లకుంట ఎక్కడుందో తనకు తెలియదని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదనిపేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన రెండు నెలల్లోనే నల్లకుంట భూకబ్జా విషయంపై కలెక్టర్‌కు లేఖ రాసి చర్యలు కోరారని, అధికారులు నోటీసులు జారీ చేయగా కబ్జాదారులు కోర్టుకు వెళ్లారని చెప్పారు. మూడవ అంశం భూమి వివాదం మరియు ప్రాణహాని ఫిర్యాదు, నాకంపెనీ గ్లోబలైన్ హాస్పిటలిటీ కంపెనీ పేరిట, సర్వే నెంబర్ల ప్రకారం 4.18 గుంటల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశానని, ఈ భూమికి పక్కన హైదరాబాద్ రైతులు 8ఎకరాల భూమికొనుగోలు చేశారు, ఈ రెండు భూముల సర్వే నెంబర్లు ఒక్కటేనని చెప్పారు. దాని యొక్క ప్రహరీని చౌడూరు గ్రామానికి చెందిన బావిని శ్రీనివాసులు, బావిని రాజు, బావిని జనార్ధన్, బావినిఓంనాథ్, బిజ్జలిమధు, బిజ్జలి చంద్రయ్య, బిజ్జలి శీను, బిజ్జలి కృష్ణయ్యతొలగించి నందుకు వారిపై రైతులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంగా తనపై ఎలాంటి ఆరోపణలూ లేవని, కానీ కొందరు దురుద్దేశపూర్వకంగా జిల్లా ఎస్పీవద్ద తనవల్ల ప్రాణహాని ఉందం టూ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై ఏఅధికారి విచారణకు పిలిచినా తాను హాజరుకాగలనని, ఈ 4.18 గుంటల భూమి విషయంలో తాను ఏదైనా తప్పు చేసినట్లు తేలితే, దానిని ప్రభు త్వానికి ఉచితంగా రాసి ఇచ్చేస్తాను" అని సవాల్ చేసారు.. ఇది ముమ్మాటికి రాజకీయ కుట్ర ప్రయత్నం, ఈ తప్పుడు ప్రచారాల వెనుక ఉన్నది బిఆర్ఎస్ నేతల కుట్రే, ఎమ్మెల్యేను, నన్ను రాజకీయంగా దెబ్బ తీయాలనే ఉద్దేశ్యంతో ఈ అపప్రథలు పుట్టిస్తున్నారన్నారు.



మాట్లాడుతున్న మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్‌రెడ్డి

# అమరచింతలో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం

◆ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**అమరచింత ఆగస్టు12, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మినీ ఇండోర్ క్రీడ మైదానని అమరచింతలో ఏర్పాటు చేస్తానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న క్రీడామైదాన స్థలాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్, ఆదర్శ సురభి తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అమరచింత పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో రెండు కోట్ల నిధులతో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని అలాగే పాఠశాల ఆవరణలో శిథిల వ్యవస్థలో ఉన్న భవనాలను వెంటనే తొలగించి నూతనంగా నిర్మించిన భవనాలలో విద్యార్థుల చదువులు కొనసాగాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులు వెంటనే మినీ స్టేడియం ఏర్పాటు కొరకు ప్రతిపదనాలు సిద్ధం చేసి పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్, సోనీ బాలాదేవి, ఇంజనీర్, అశోక్, చంద్రారెడ్డి, రవితేజ, జిల్లా యువజన క్రీడల అధికారి, సుధీర్‌రెడ్డి, తహసిల్దార్, రవికుమార్, ఎంపీడీవో, శ్రీనివాసులు, మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజు, ఏఈ నరేష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీపట్టణ, మండల అధ్యక్షులు, అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, ఏకే వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విష్ణు, శ్యాం కుమార్, దేవరకొండ మోహన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, లక్ష్మీకాంతరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ తౌఫిక్, బీసీ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



అమరచింతలో మినీ ఇండోర్ స్టేడియం కోసం స్థలం పరిశీలన చేస్తున్న మంత్రి

## ఉపాధ్యాయులు పద్ధతి మార్చుకోవాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**ఆత్మకూర్ ఆగస్టు 12, ప్రభాతవార్త;** విద్యార్థులను భావి భారత పౌరులకు తీర్చిదిద్దే ఉపాధ్యాయులు తక్షణమే తమ పద్ధతి మార్చుకోవాలని మనపార్టీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హెచ్చరించారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ కోడ్ మిత్ర పథకం ద్వారా ఖాన్ అకాడమీ నుంచి మంజూరైన 10 కంప్యూటర్లను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీపిసిఎల్ ఇంటిలిజెంట్ పద్ధతిలో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సరఫరా చేసినటువంటి కంప్యూటర్ల ద్వారా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి నాణ్యమైన విద్యను బోధించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ వంతు సహాయ సహకారాలతో విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. అంతకు ముందుగా ప్రభుత్వ పాఠశాల లోని పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాన్ని బోధిస్తూ ఆరవ తరగతికి సంబంధించిన గణితం లెక్కలను చేయాలంటూ విద్యార్థులను కోరడంతో కనీసం 10 నిమిషాల వరకు ఏ ఒక్క విద్యార్థి సంకలనం చేయకపోవడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులు కూడా ఆరవ తరగతి గణిత లెక్కలను చేయకపోవడం పట్ల కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ గణిత ఉపాధ్యాయులను సున్నితంగా మందలించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వస్తువులు కల్పిస్తున్నప్పటికీ ఉపాధ్యాయులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకుసమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మరో నెల రోజుల్లో తప్పకుండా వస్తానని అప్పటివరకు విద్యార్థులను తెచ్చి ఇద్దాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడ బోనని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అంజయ్య, తాసిల్దార్ చాంద్‌పాషా, ఆత్మకూరు మండల విద్యాధికారి బాలరాజ్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో విద్యార్థులకు బోధిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి